# సైన్స్ థాట్

# Science Thought

- వి.వి.వి. గురునాధరాజు



## కొబ్బరికాయలో నీరు ఎందుకు పాడవకుండా ఉంటుంది ?

కొబ్బరికాయపైన ఆకుపచ్చని పొర ఉంటుంది. దాని లోపల పీచు, తదుపరి గట్టి పెంకు ఉంటాయి. ఇవి కొబ్బరినీటిలోనికి సూక్ష్మజీవులను ప్రవేశించనియ్యవు📫అంతేకాకుండా కొబ్బరినీటిలోని కైనటిన్స్ అనే వృక్ష సంబంధ హార్మోన్లు ప్రిజర్వేటివ్స్ వలె పనిచేస్తాయి.

## బెడ్ లైట్ వెలుగులో దోమలు ఎందుకొస్తాయి ?

సాధారణంగా జీవులు కాంతి వైపు ఆకర్షితమవుతాయి. ఈ గుణం కొన్నిటిలో తక్కువగా ఉంటుంది. కొన్నిటిలో అసలే ఉండదు. దోమలు తక్కువ కాంతికి ఆకర్షితమవుతాయి. అందువల్ల రాత్రి బెడ్ లైట్ వేసుకుని పడుకున్న తర్వాత కొద్ది సేపటికి దోమల పాటలు వినిపిస్తాయి.

# ట్యూబు లో గాలి బదులు నీరు నింపవచ్చా ?

గాలిపై ఒత్తిడి శక్తిని ఉపయోగించి కంప్రెస్ చేస్తారు. అందువల్ల రోడ్డుపై ప్రయాణించేటప్పుడు బండి పొందే ఒడిదుడుకులను గాలి గ్రహించి బండి కుదుపు తగ్గిస్తుంది. ఈ శక్తి కంప్రెస్ చేసిన గాలికుంటుంది. నీరు కంప్రెస్ అవదు. గాలికంటే బరువైనది. కాబట్టి చక్రాలు మరింత బరువై ఎక్కువ శక్తి ఉపయోగించవలసి వస్తుంది.

## పెదవులు ఎర్రగా ఎందుకుంటాయి ?

మన శరీరంలో అరికాళ్ళు, అరిచేతుల పైన ఉండే చర్మం దళసరిగా ఉంటుంది. పెదవులపై చర్మం పలుచగా ఉంటుంది. అందువల్ల పెదవుల కింద రక్తనాళాల్లో ప్రవహించే రక్తం అర్ధపారదర్శకమైన పెదవుల ద్వారా కనిపిస్తుంది. అందుకే పెదవులు ఎర్రగా ఉంటాయి.

## మామిడి టెంకలోనికి పురుగు ఎలా ప్రవేశిస్తుంది ?

మామిడి కాయ బాగా లేతగా ఉన్నప్పుడు పురుగు తొక్కకు కన్నం చేసి లోపల గుడ్లు పెడుతుంది. కాయ ఎదుగుదలతో కన్నం మూసుకుపోతుంది. గుడ్డు నుంచి వెలువడిన లార్వా లేత గుంజు నుంచి మెత్తటి టెంకలోనికి ప్రవేశిస్తుంది. క్రమేపి టెంక గట్టిపడుతుంది. లార్వా గుడ్డు లోని పప్పుబద్దలని ఆహారంగా తీసుకుంటుంది.

## 'ఆడ' ఎనాఫిలిస్ దోమకి మలేరియాకి సంబంధం ఏమిటి?

ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టినప్పుడు మలేరియా రావచ్చును. ఆడదోమ గ్రుడ్డులోని సొన తయారు చెయ్యడానికి మాంసకృత్తులు అవసరం. ఇది లార్వాకి ఆహారంగా పనికి వస్తుంది. ఈ మాంసకృత్తులు మనిషి శరీరంలో లభ్యమవుతాయి. అందుకోసం మనిషి రక్తం పీల్చేటప్పుడు అంతక్రితమే మలేరియా రోగి రక్తం పీలిస్తే మలేరియా పరాన్నజీవులు ఆరోగ్యవంతుని శరీరంలోకి ప్రవేశించి మలేరియాకి కారణమవుతాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Science+Thought**

* * *